ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 41
సంచిక : 171
పేజీలు : 3
శనివారం, మార్చి 14, 2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# శ్రీ చైతన్య విద్యార్థి ఆత్మ హత్య

### -కాళ్ళు పట్టుకున్న కనికరించని సార్లు



**టీమీడియా,మార్చి13,కొత్తగూడెం :** కాళ్ళు కూడా పట్టుకున్న అన్నా, వాడు ఆ స్కూల్ కు వద్దు సార్, సార్ వాడు ఆ స్కూల్ లో ఉండలేడు సార్, లేదమ్మా అని ప్రిన్సిపల్, డీన్ కలసి వేధించారు.అందరి కాళ్ళు పట్టుకుని బతిమిలాడిన వదల్లేదు. నా కొడుకు ను ఎక్కడ వెతకాలి, ఎక్కడ కు వెళ్లి క్యారేజ్ ఇవ్వాలంటూ స్కూల్ లో వేదించారని తల్లి కంట తడి పెట్టింది.వేదించాడు లక్ష్మీదేవిపల్లి లోని శ్రీ చైతన్య పాఠశాల లో చదివే విద్యార్థి నితీష్ (15)పాఠశాల లో వేధింపుల కారణం గా శుక్రవారం ఆత్మహత్య కు పాల్పడ్డాడు.వివరాలు ఇలా ఉన్నాయి.టేకులపల్లి మండలం కోయగూడెం కు చెందిన మౌనిక తన కొడుకును చదివించేందుకు లక్ష్మీదేవిపల్లి మండలం లోని అశోక్ నగర్ లో ఉండి టైలరింగ్ చేస్తూ చదివిస్తోంది. ఇటీవల పదో తరగతి చదివే విద్యార్థిని వేరే సెక్షన్ కు మార్చారు. తాను ఉండే సెక్షన్ నుండి కే 2 సెక్షన్ కు మార్చారు.దాదాపు మూడు నెలలుగా ఈ పాఠశాల లో వేధింపులకు గురి చేస్తున్నారని తోటి విద్యార్థులు, తల్లి ఆరోపిస్తోంది. లక్ష్మీదేవిపల్లి స్కూల్ నుండి కొత్తగూడెం లోని మరో క్యాంపస్ కు అతన్ని మార్చారు. దీనితో అవమానానికి గురైన ఆ విద్యార్థి తల్లి ఇంటిలో లేని సమయం ఇంట్లో ఉరి వేసుకుని బలవన్మమరణానికి పాలడ్డాడు. తన క్లాస్ మేట్స్ ను తరచు ఇతను కలసి ఆవేదన వ్యక్తం చేశాడని కంట తడి పెట్టారు. లక్ష్మీదేవి పల్లి ఎస్సై రమణారెడ్డి అనుమానస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టమ్ నిమిత్తం ఆసుపత్రి కి తరలించారు. విద్యార్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అనుమానస్పదంగా యువకుడి మృతి



**టీ మీడియా,మార్చి13,కూసుమంచి:**
మండలంలోని జుజ్జులరావు పేట గ్రామంలో గల ఒక హైవే నిర్మాణ సంస్థలో పనిచేస్తున్న యువకుడు జుజ్జులరావు పేట గ్రామం వద్ద నిర్మాణ సంస్థ రెడీమిక్స్ యూనిట్‌లో రావిచెట్టు తండాకు చెందిన బానోత్ తరుణ్(24) అనే యువకుడు నైట్ సెక్యూరిటీగా పని చేస్తున్నాడు. కాగా, ఎప్పటి లాగానే గురువారం రాత్రి డ్యూటీకి వెళ్లిన తరుణ్ శుక్రవారం ఉదయం విగత జీవిగా కంటైనర్‌లో కనిపించాడు. కాగా, తరుణ్ మెడ మీద ఒక ప్లాస్టిక్ వైర్ ఉంది. క మృతుడి తండ్రి బానోత్. రాజు ఫిర్యాదు మేరకు కూసుమంచి ఎస్ఐ నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం నేలకొండపల్లి ఆరోగ్య కేంద్రానికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## భర్తను చంపిన భార్య



**టీమీడియా,మార్చి13,చంద్రుగొండ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామంలో అక్రమ సంబంధానికి భర్త అడ్డుగా నిలుస్తున్నాడని ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన సంఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగు చూసింది. మృతుడి కుటుంబ సభ్యులు, గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామానికి చెందిన సయ్యద్ జాఫర్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చింతలపూడి ప్రాంతానికి చెందిన కతిజాతో 12 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు ఆడ, మగ సంతానం కలరు. అన్యోన్యంగా కొనసాగుతున్న వీరు కాపురం లోకి చింతలపూడి ప్రాంతానికి చెందిన ఓ యువకుడు ఖతిజాతో అక్రమ సంబంధానికి తెర తీశాడు. ప్రియుడు మోజులో పడిన ఖతిజా తన భర్త మద్యానికి బానిస అయ్యాడని ప్రచారాన్ని చేస్తూ ప్రియుడితో అక్రమ సంబంధాన్ని కొనసాగిస్తుంది. ఈ క్రమంలో భర్త తరచూ నిలదీస్తుండడంతో ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలని ప్రియుడితో కలిసి పథకం పన్నింది. దీంతో ఈ నెల 12న తెల్లావారుజామున తన భర్త మంచంపై నుండి కింద పడి చనిపోయాడని ఏడుస్తూ

మిగతా 3లో

# ఎల్‌పీజీ ఏజెన్సీల చట్ట ఉల్లంఘన

### -ముందు వరుస లో హెచ్‌పీ గ్యాస్

### -నివాసాలు మధ్య గౌడాన్ లు ,స్టాక్ లు









**టి మీడియా, మార్చి 13 , ప్రత్యేక ప్రతినిధి :** అత్యంత ప్రమాదకర వ్యాపారం చేస్తున్న ఎ ల్ పీ జీ గ్యాస్ ఏజెన్సీ లు పేలుడు పదార్థాల చట్టం 1884, గ్యాస్ సిలెండర్ నియమాలు 2004/2016 సైతంఉల్లంఘనచేస్తున్నారు. తమకున్న చిన్న పాటి అధికారం వినియోగించి కొంత మంది అధికారు లు ఎన్ ఓ సి జారీ చేయటం ద్వారా అత్యంత ప్రమాధాకర పరిస్థులు కు తెరలేపు తున్నారు.ఫలితం నివాసాలు, విద్యసంస్థలు, మధ్య అధికారిక గౌడాన్ లు,విద్యాసంస్థ లు,రద్దీ ప్రాంతాల్లో అనధి కార స్టాక్ పోయింట్లు వెలిసాయి.

**చట్టం పరిశీలిస్తే.**
పేలుడు పదార్థాల చట్టం, 1884 (4)లోని సెక్షన్‌లు 5, 7 ద్వారా అదికారిక గౌడా న్ లు ఏర్పటు చేయడానికి అన్ని సౌకర్యాలు ఉన్నాయి అని ఎ ఎన్ ఓ సి స్థానిక కలక్టర్ ఆదేశాలు తో అధికారాలు పరిశీల న చెసి ఎన్ ఓ సి కి ప్రతీ పాధన (ఇబ్బంది లేదు) చేయడానికి కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది.సహజంగ జిల్లా స్థాయిలో సివిల్ సుప్లై అధికారు లు పోలీస్,ఫైర్ వారితో కల్సి ఇవి చూస్తున్న రు. ఇక్కడే అక్రమం కు బీజం పడుతోంది.

**2016 గ్యాస్ సిలెండర్ నిల్వ నిబంధన లు**
2016 గ్యాస్ సిలెండర్ నిల్వ నిబంధన లు ప్రకారం..భారతదేశంలోనిగోడౌన్లకు 100 కిలోల కంటే ఎక్కువ సిలిండర్లను నిల్వ చేయడానికి లైసెన్స్ తప్పనిసరి. సరైన వెంటిలేషన్, స్పష్టమైన భద్రతా దూరాలు (ఉదా., సరిహద్దు నుండి 7 మీ.), అగ్నిమాపక భద్రత

**గోడౌన్లు ఏర్పాటు కు అవసరాలు**
-సొంత భూమి (కనిష్టంగా 26.15ఎఇ 27ఎ) పట్టణ పరిమితి నుండి 15 కి.మీ దూరంలో ఉండాలి, అన్ని వాతావరణాలకు అనువైనది, ఓవర్ హెడ్ లైన్లు, కాలువలు మొదలైన వాటి కి దూరం గ ఉండాలి.

**గౌడాన్ నిర్మాణం**
స్టోరేజ్ షెడ్ (ఉదా. 8000 కిలోలకు 80 చదరపు మీటర్లు) పొడవు 1.5ఇ వెడల్పు కంటే ఎక్కువ కాదు.ఎండ నుండి రక్షణ కల్పించే క్లాడింగ్, సరైన వెంటిలేషన్, స్పష్టమైన యాక్సెస్ రోడ్లు మరియు

మిగతా 3లో



# మార్చి నెలాఖరుకు లక్ష ఇళ్లు పూర్తి

### -మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
### -అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**టి మీడియా, మార్చి 13, కామేపల్లి :** రాష్ట్రంలోని నిరుపేదలందరికీ సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం కామేపల్లి మండలంలో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి పర్యటించిన ఆయన సుమారు 12.48 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు, పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు.

**అభివృద్ధి పనుల హోరు**
మండల వ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా మంత్రి పలు బీటీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. జాస్తిపల్లి నుంచి కెప్టెన్ బంజర వరకు రూ. 3.15 కోట్లతో చేపట్టే పనులతో పాటు, లాల్యాతండ నుంచి జగన్నాథ తండ వరకు రూ. 3.33 కోట్లు, ఊటుకూరులో ముత్యాలంపాడు గుడి నుంచి శ్మశాన వాటిక వరకు రూ. 1.80 కోట్లు, తాళ్ళగూడెం పరిధిలో టేకులతండ, పింజరిమడుగు మీదుగా డోర్నకల్ రోడ్డు వరకు రూ. 4.20 కోట్లతో నిర్మించనున్న రహదారులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు మంత్రికి ఘనస్వాగతం పలికారు.

**వైఫల్యాలపై ధ్వజం**
ముచ్చర్ల, పింజరమడుగు గ్రామాల్లో గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించిన అనంతరం మంత్రి సభలో మాట్లాడారు. గత పాలకుల పదేళ్ల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఇళ్లు కూడా నిర్మించలేకపోయారని ఆయన విమర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో పేదలను ఊరించి మోసం చేశారని మండిపడ్డారు. వైఎస్సార్ హయాంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను అవహేళన చేసిన వారు, తాము అధికారంలో ఉండి కనీసం ఇళు పూర్తి చేయలేకపోయారని ధ్వజమెత్తారు.

**ఏప్రిల్‌లో రెండో విడత**
ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని మంత్రి పొంగులేటి తెలిపారు. యుద్ధప్రాతిపదికన పనులు సాగుతున్నాయని, మార్చి

మిగతా 3లో







## సమస్యల పరిష్కారానికి చర్యలు :కమిషనర్

**టి మీడియా, మార్చి 13, ఖమ్మం రూరల్** ఎదులాపురం మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కౌన్సిల్ మీటింగ్లో కౌన్సిలర్లు పలు సమస్యలపై గల మెత్తారు. కొంతమంది కౌన్సిలర్లు తమ డివిజన్ ల్లో చెత్త తరలింపు పై ప్రత్యేక దృష్టిని కనబరిచి వాహనం వెంట ఓ హెల్పర్ను పెట్టాల్సిందిగా సభ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ఎదులాపురంలోని చెరువును పరిరక్షించాల్సిందిగా 28 డివిజన్ కౌన్సిలర్ దండి రంగారావు కోరారు,దీనిని మంచి వాకింగ్ ట్రాక్ గా నిర్వహించడంతోపాటు రిజర్వాయర్ గా దోహదపడుతుందన్నారు. ఇక్కడి తూముల ద్వారా మీరు వృధాగా పోతుందని తక్షణమే దానిని నిరూపదల చేయాల్సిందిగా కోరారు. లేనిపక్షంలో గ్రౌండ్ వాటర్ తగ్గి బోర్లు ఎండిపోయి మంచినీటి కటకట ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మరికొంతమంది కౌన్సిలర్లు మాట్లాడుతూ కుటుంబంలో ఇద్దరు మొదలుపెడితే ముగ్గురు నలుగురు

మిగతా 3లో



## సైడ్ డ్రైన్ పనులకు ఎమ్మెల్యే పాయం శంకుస్థాపన

**టీమీడియా,మార్చి13,బూర్గంపహాడ్:** బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలో ఐటీసీ పీఎస్పీడీ సీఎస్ఆర్ నిధులు రూ.50 లక్షలతో చేపట్టిన నాలుగు సైడ్ డ్రైన్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామంలో డ్రైనేజీ నిర్మాణాలకు ఐటీసీ నిధులు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. మండల పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే సందెళ్ల రామాపురంలో సమ్మక్క, సారలమ్మ జాతరలో పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జమలారెడ్డి, ఐటీసీ అడ్మిన్ మేనేజర్ చెంగల్‌రావు, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, బాదం రమేశ్‌రెడ్డి, నాగిరెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, భజన సతీశ్, ప్రసాద్, గుండె వెంకన్న, ఇంగువ రమేశ్, మారం వెంకటేశ్వరరెడ్డి, ఎడమకంటి సుధాకర్‌రెడ్డి, సారెడ్డి అశోక్‌రెడ్డి, నిమ్మల హరీశ్, దునుకు రాము, కందుల రాము, నరేశ్, బాలకృష్ణ, కాటం వెంకట్రామిరెడ్డి, గాదె వెంకటేశ్వరరెడ్డి, ఎడమకంటి రోశిరెడ్డి, శేషిరెడ్డి, ఆవుల నాగిరెడ్డి, పాలెం లక్ష్మిరెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల బోధన భేష్

**-సర్పంచ్ అంబేద్కర్**

**టీమీడియా,మార్చి13,ఖమ్మంరూరల్:**కార్పొరేట్పాఠశాలలకుదీటుగామండలపరిషత్పాఠశాలలుఆంగ్లబోధనలోముందున్నాయని,తల్లంపాడుప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని సర్పంచ్ అంబేద్కర్ అన్నారు. ఖమ్మం రూరల్ పరిధి లోని ప్రభుత్వ పాఠశాల తల్లంపాడు లో జరిగిన స్కూల్ డే కమ్ ఫేర్వెల్ పార్టీ వేడుక సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. విద్యార్థుల ఆంగ్ల ఉపన్యాసం అద్భుతంగా ఉందని మెచ్చుకున్నారు.పాఠశాలకు కావలసిన సదుపాయాలను కల్పించే ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు. పూర్వ ఉపాధ్యాయులు పీవీ రమణ పంపిణీచేసిన పరీక్ష ప్యాడ్ లను పెన్నులు విద్యార్థులకు అందించారు.సభకు అధ్యక్షత వహించిన పాఠశాల హెచ్ ఎం హైమావతి మాట్లాడుతూ ఎవ్రీ చైల్డ్ రీడింగ్ ను విజయవంతంగా నిర్వహిస్తున్నామని.. పాఠశాల ఉపాధ్యాయుల ప్రోత్సాహం అభినందనీయమని అన్నారు. ఉపాధ్యాయులు,కవి, కటుకోర్ఘ్వుల రమేష్ సభా సమన్వయం చేశారు. సభ ప్రారంభానికి ముందు విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగలక్ష్మి,రాకేష్, విశ్రాంత ఉపాధ్యాయులు పీవీ రమణ,వార్డు కౌన్సిలర్లు అశోక్,కార్తీక్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాలను సాధించాలి.

**-జిల్లా కాంగ్రెస్ నాయకులు బండి జగదీష్.**



**టీ మీడియా,మార్చి13,ఖమ్మం : తిరుమలాయపాలెం** మండలంలోని కె.జి.బి.వి. పాఠశాలలో 10వ తరగతి పరీక్షకు హాజరవుతున్న 55 మంది విద్యార్థినిలకు పరీక్ష ప్యాడు లు పెన్నులు స్కేలు సామగ్రిని అందజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు, మాజీ రూరల్ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు బండి జగదీష్, రూరల్ మండల కాంగ్రెస్ నాయకులు పప్పుల రమణ అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు విలువలతో కూడిన విద్యని అభ్యసించినప్పుడే, మంచి మార్కులు తెచ్చుకొని, మీరు కోరుకున్న లక్ష్యాన్ని చేరుకొని మీ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. అలాగే పేద విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన విద్యా, వసతిసౌకర్యాలను అందిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ భవిష్యత్తుకు మంచి పునాదులు ఏర్పరచుకోవాలని ప్రతి ఒక్కరూ ఈ పాఠశాల ద్వారా మంచి గౌరవప్రదమైన హోదాలో ఉండాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు దీవెనలను అందించి మంచిగా చదివే పేద విద్యార్థులకు మా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియపరిచారు . ఈ కార్యక్రమంలో మీసాల నాగేశ్వరరావు , కందుల భాస్కర్ , పాఠశాల స్పెషల్ ఆఫీసర్ రమా కుమారి , పాఠశాల ఉపాధ్యాయినిలు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# భూదాన్ భూముల్లో మౌలిక వసతులు

**-విద్యుత్, త్రాగునీటి సరఫరా ఏర్పాట్లు**

**టి మీడియా, మార్చి 13,ఖమ్మం:**ఖమ్మం నగరం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో లబ్ధిదారులకు కేటాయించిన ప్లాట్లలో మౌళిక వసతుల అభివృద్ధి పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ప్రభుత్వం గృహ స్థలాలు పొందిన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన సదుపాయాలను కల్పించే దిశగా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది.ఇందులో భాగంగా ప్లాట్లలో విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ లైన్ల ఏర్పాటుతో పాటు త్రాగునీటి సరఫరా కోసం పైపులైన్ పనులు ప్రారంభించారు. ఇంటింటికి నల్లా లు ఏర్పాటుచేసి, శుద్ధమైన త్రాగునీరు అందించనున్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఈ పనులను కొనసాగిస్తున్నారు.ఈ ప్రాంతంలో నివసించబోయే లబ్ధిదారులకు అవసరమైన అన్ని మౌళిక వసతులను దశలవారీగా అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో వెలుగుమట్ల భూదాన్ భూముల్లో అర్హులైన 311 మంది



నిరుపేదలకు ఈనెల 11న రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి లు ఇళ్ళ స్థలాల పట్టాలతో పాటు, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు పత్రాలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ నెల 12న 38 మంది లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేసుకోగా, మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని, వెలుగుమట్ల ఒక అందమైన కాలనీగా, రాష్ట్రంలోనే మోడల్ కాలనీగా అన్ని వసతులు ఏర్పాటు



చేయనున్నట్లు, ఆ దిశగా పనులు వెంటనే ప్రారంభించనున్నట్లు హామీ ఇచ్చారు.మిగతా లబ్ధిదారులందరూ ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నారు. విద్యుత్, త్రాగునీటి, పిల్లల చదువులకు తెలంగాణ పబ్లిక్ స్కూల్, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాల వంటి మౌళిక సదుపాయాలను ప్రాధాన్యతగా కల్పించనున్నారు. పనులను పూర్తి నాణ్యతతో, త్వరితగతిన పూర్తిచేసేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు.

# 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం

**-మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వినతి**

**టీ మీడియా, మార్చి 1,3 కామేపల్లి:**సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువలు నిర్మాణం కోసం భూ సేకరణ లో ప్రస్తుత మార్కెట్ ధరలు పరిగణనలోకి తీసుకుని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు పరిహారం అందించాలి అని కోరుతూ తెలంగాణ రైతు సంఘం,భూ నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి రైతులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు దుగ్గి కృష్ణ మంత్రి పోగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టి కి రైతుల సమస్యలు వివరించారు. 2019 లోనే అవార్డు చేసిన ప్రభుత్వం నేటికీ రైతులకు పరిహారం అందించకుండా మరోవైపు ధరణి,భూ భారతి పోర్టల్ నుంచి రైతులు పేర్లు తొలిగించి రైతు బంధు, రైతు భరోసా కూడా పొందకుండా చేశారని తెలిపారు. బ్యాంకు రుణాలు మంజూరు కావడం లేదు అని, పంట విక్రయం చేయుటకు కూడా ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు ప్రస్తుత మార్కెట్ ధరలు పరిగణనలోకి తీసుకుని పరిహారం అందించాలి అని కోరారు.జాస్తి పిల్లి రెవెన్యూ లో సర్వే నెంబర్ 151 లో 90 సంవత్సరాల పైగా రైతులు స్వాధీనం లో ఉన్న జమిందారు సాజితబేగం భూములు రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరారు

మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అదనపు కలెక్టర్



ద్వారా సమస్య పరిశీలన చేసి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో రైతులు షరిప్, వీరభద్రం, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## చైర్ పర్సన్ చేతుల మీదగా రంజాన్ తోఫా పంపిణీ



**టీ మీడియా,మార్చి13,మధిర:** రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు రంజన్ సందర్భముగా రంజాన్ తోఫాలి కార్యక్రమము మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం , వైస్ చైర్మన్ కోన ధని కుమార్ , కమిషనర్ సంపత్ కుమార్ ,మున్సిపల్ కౌన్సిలర్ చేతుల మీదగా ఈరోజు సాయంత్రం 5:00 గంటలకు 13వ వార్డులో ముస్లిం బజార్లో జెండాల చెట్టు వద్ద ముస్లిం సోదరులకు సోదరీమణులకు రంజన్ తోఫా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కమిషనర్ గారు,ఎంపీడీవో వెంకటేశ్వర్లు ,, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శిరీష , జి పి ఓ లు, గౌరవ కౌన్సిలర్లు , కాంగ్రెస్ పార్టీ నాయకులు,ముస్లిం ఐక్య సంఘ సభ్యులు, డెవలప్మెంట్ కమిటీ సభ్యులు మరియు ముస్లిం ఐక్య సంఘ సభ్యులు మరియు, ముస్లిం సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు.

## పండితాపురం సంత వేలం పాట వాయిదా



**టీ మీడియా ,మార్చి 13 , కామేపల్లి :** మండల పరిధిలోని పండితాపురం శ్రీ కృష్ణ ప్రసాద్ పశువుల సంత వేలంపాటను అధికారులు శుక్రవారం వాయిదా వేశారు. శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంత వేలంపాటను నిర్వహించేందుకు అధికారులు సిద్ధం కావడంతో సొంత వేలంపాటను దక్కించుకునేందుకు ఐదుగురు సభ్యులు డిపాజిట్ సొమ్మును సంబంధిత గ్రామపంచాయతీకి అందజేశారు. అయితే రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండల పర్యటన ఉండడంతో పోలీస్ సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో సంత వేలం పాటను వాయిదా వేయాలని కోరుతూ సంబంధిత పోలీస్ శాఖ అధికారులు పంచాయతీ అధికారులకు సమాచారాన్ని అందించారు. దీంతో జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు సంత వేలంపాటను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. అయితే సంత వేలంపాటలో పాల్గొన్న డిపాజిట్ దారులు, గ్రామస్తులు సంత వేలంపాటను ఎందుకు వాయిదా వేస్తారని అధికారులను నిలదీశారు. సంత వేలం పాటను తప్పనిసరిగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. అయితే అధికారులు గ్రామస్తులను ఒప్పించి సంత వేలంపాటను రేపు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. కాగా డిపాజిట్ చేసిన ఐదుగురు సొమ్మును తిరిగి వారికి అందజేశారు. వేలంపాటను శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ రాంబాబు, సర్పంచ్ డి అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, ఎంపీఓలో రవీంద్ర ప్రసాద్, జి వి సత్యనారాయణ, శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి జి శంకర్, నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్ యజమాని దౌర్జన్యం

**టీ మీడియా మార్చి 13 ,ఖమ్మం :** ఖమ్మం నగరంలోని స్థానిక కవిరాజు నగర్ లోని రోడ్డు నెంబర్ 13 లో గల నారాయణ స్కూల్ నందు పక్కన కాలి స్థలము ను,, స్కూలు వాళ్ళు దౌర్జన్యంతో జనరేటర్ను,మెట్లను నిర్మించుకొని నిర్మించుకున్న స్థలము మాదని దౌర్జన్యంగా 20 మందితో కలిసి యజమానికి సంబంధించిన బందులపై కర్రలతో దాడి చేసినారు. ఇది అన్యాయమని తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ సరిపూడి సతీష్ అతనితో చెప్పగా పత్రాలను పరిశీలించి నారాయణ స్కూల్ యజమాని వారు నకిలీ పత్రాలను సృష్టించినట్టు గుర్తించి వారిపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని వారు ఈ సందర్భంగా కోటినారు. దీనిపై ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందని సందర్భంగా వారిని తెలియజేసినారు .నారాయణ కాలేజీ యాజమాన్యంపై చర్య తీసుకొని వెంటనే శిక్షించాలని సందర్భంగా వాళ్ల కోరారు.





## బోనాల వేడుకలలో మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్

**టీ మీడియా మార్చి 13 కామేపల్లి :** మండల పరిధిలోని ముచ్చర్ల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ట, బోనాల జాతరకు ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ ఇంచార్జ్ బానోత్ హరిప్రియ ముచ్చర్ల గ్రామ కమిటీ ప్రజల ఆహ్వానం మేరకు ముచ్చర్ల గ్రామంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఉత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ ముందుగా గ్రామస్తులు అందరికీ బొడ్రాయి ప్రతిష్ట, ముత్యాలమ్మ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, బీఆర్ఎస్ పార్టీ కామేపల్లి మాజీ మండల అధ్యక్షుడు అంతోటి అచ్చయ్య, నాయకులు వడియాల కృష్ణారెడ్డి, మల్లెంపాటి శ్రీనివాసరావు, మందా రాజు, సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భర్తను చంపిన భార్య

గ్రామస్తులు, కుటుంబ సభ్యులను నమ్మించింది.గురువారం సాయంత్రం వారి సాంప్రదాయాల ప్రకారం జాఫర్ మృతదేహానికి అంత్యక్రియలను నిర్వహించారు. శుక్రవారం ఉదయం భర్త చనిపోయాడన్న విషయాన్ని సైతం మరిచి ప్రియుడితో ఫోన్‌లో మాట్లాడటం కుటుంబ సభ్యుల అనుమానానికి తావిచ్చింది. విషయాన్ని గట్టిగా నిలదీయడంతో తన ప్రియుడుతో కలిసి గురువారం తెల్లవారుజామున ఒంటిగంట ప్రాంతంలో ముఖంపై దిండు వేసి భర్తను హత్య చేసినట్లు అంగీకరించింది. దీంతో కుటుంబ సభ్యులు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి నిందితురాలు ఖతిజాను అదుపులో తీసుకుని విచారిస్తున్నట్లు ఎస్ఐ శివరామకృష్ణ తెలిపాడు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మట్ట

- **రూ.1.25 కోట్ల షాదీ ఖానా భవనానికి రాగమయి భూమిపూజ**

**టీ మీడియా మార్చి 13 వేంసూరు**
మండల కేంద్రంలోని జమా మసీదు వద్ద సర్పంచ్ ఎండి ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ శుక్రవారం రాత్రి పాల్గొన్నారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే స్వయంగా ఇఫ్తార్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మత సామరస్యానికి ప్రతీకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ముస్లిం సోదరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం ఆత్మశుద్ధి, సేవాభావం, సహనానికి ప్రతీక అని పేర్కొన్నారు. అన్ని మతాల పండుగలు పరస్పర గౌరవం, సౌభ్రాతత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ప్రజల మధ్య ఐక్యత, సామరస్య వాతావరణం మరింత బలపడేలా ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో రూ.1.25 కోట్ల వ్యయంతో నిర్మించనున్న షాదీ ఖానా భవనానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ భవనం నిర్మాణంతో ముస్లిం మైనార్టీ వర్గాలకు సామాజిక, శుభకార్యాల నిర్వహణకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.




# డిప్యూటేషన్ బదిలీలపై అధికారుల మౌనం

**టీ మీడియా,మార్చి13,సింగరేణి(కారేపల్లి):**ఖమ్మం జిల్లాలో గ్రామపంచాయతీ కార్యదర్శులను డిప్యూటేషన్ పేరుతో ఇతర మండలాలకు పంపిస్తున్నారనే ఆరోపణలపై ఇప్పటివరకు జిల్లా యంత్రాంగం నుంచి ఎలాంటి స్పందన వెలువడలేదు. ఇటీవల ఈ వ్యవహారంపై వార్తలు వెలువడినప్పటికీ జిల్లా అధికారులు స్పందించకపోవడం చర్చనీయాంశంగా మారింది. జిల్లాలో కొంతమంది కార్యదర్శులు తమ సొంత మండలాలకు లేదా ఇష్టమైన గ్రామపంచాయతీలకు డిప్యూటేషన్ పేరుతో వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనివల్ల కొన్ని గ్రామపంచాయతీల్లో సిబ్బంది కొరత ఏర్పడుతుండగా, మరికొన్ని చోట్ల ఒకే మండలంలో ఎక్కువమంది కార్యదర్శులు పనిచేస్తున్న పరిస్థితి నెలకొంది. పరిపాలనా అవసరాల పేరుతో చేస్తున్న ఈ డిప్యూటేషన్ బదిలీల్లో పారదర్శకత పాటించడం లేదనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఒకే గ్రామపంచాయతీలో ఎక్కువకాలంగా పనిచేస్తున్న వారిని మార్చకుండా, ఇతరులను మాత్రమే తరలిస్తున్నారని కొందరు కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ వ్యవహారంపై ఇప్పటికే పలువురు అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్పష్టమైన వివరణ మాత్రం వెలువడలేదు. డిప్యూటేషన్‌ల పేరుతో జరుగుతున్న బదిలీలపై జిల్లా కలెక్టర్ సహా సంబంధిత అధికారులు స్పందించి స్పష్టత ఇవ్వాలని కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి నిబంధనలకు విరుద్ధంగా ఏవైనా బదిలీలు జరిగాయా అనే విషయంపై సమగ్ర విచారణ చేపట్టాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.




## భూదాన్ భూములలో అర్హులందరికీ పట్టాలు ఇవ్వాలి

**టీ మీడియా మార్చి 13 ఖమ్మం**
ఇరాన్ మీద అన్యాయంగా, దుర్మార్గంగా అమెరికా, ఇజ్రాయెల్ చేస్తున్న దురాక్రమణ యుద్ధాన్ని తీవ్రంగా ఖండించాల్సిన అలీన విధాన భారతదేశం భద్రతా మండలిలో ఇరాన్‌కు వ్యతిరేకంగా ఓటు వేయడం, అమెరికా దురాక్రమణను పల్లెత్తు మాట అనక పోవడ మన దేశ 145 కోట్ల ప్రజలకు, దేశాభిమానానికి అవమానకరమైనదని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. శుక్రవారం ఖమ్మంలోని రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమెరికా దురాక్రమణ దారి ముందు మోడీ ప్రభుత్వం తలవంచి, లొంగి పోవడం తప్ప ఇది మరొకటి కాదని, ఇరాన్తో స్నేహపూర్వక దేశంగా మన దేశం ఉండి, ఆ దేశ సార్వభౌమాధికారాన్ని గుర్తించి బలపరచక పోవడం, ఆ దేశ సుప్రీం లీడర్ అమతుల్లా ఖోమైనీ దారుణ హత్యను ఖండించక పోవడం అన్యాయమని అన్నారు .ఆదానీ కేసు, అంబానీ పెట్టుబడులకు అమెరికాలో లాభం చేకూర్చడం కోసం, ఎఫెన్ ఫైల్స్ లొగుట్లను మరుగుపరచు కోవడం కోసం మోడీ ప్రభుత్వం ఈ వైఖరి తీసుకోవడం మన దేశ సార్వభౌమాధికారానికి, స్వతంత్ర విధానాలకు పరీక్ష, ఈ లొంగుబాటు విధానం, రష్యా నుంచి ఆయిల్ దిగుమతి చేసుకోవడానికి నెల రోజులు అమెరికా గడువు ఇవ్వటంలోనే మరింత స్పష్టమయ్యిందని, ఇప్పటికైనా భారతదేశం అమెరికా, ఇజ్రాయెల్ చేస్తున్న దురాక్రమణ యుద్ధాన్ని ఖండించి, ఆపడానికి, శాంతి నెలకొనడానికి కృషి చేయాలని అన్నారు. యుద్ధం చూపి గ్యాస్ ధరలు పెంచడాన్ని, గ్యాస్ను బ్లాక్‌కు తరలించి, కొరతను సృష్టించడాన్ని, ప్రజలపై భారం మోపే పద్ధతులను నివారించాలని డిమాండ్ చేశారు.

**భూదాన బాధితులలో నిజమైన బాధితులందరికీ స్థలం, ఇండ్లు కేటాయించాలి**

ఖమ్మం వెలుగుమట్ల భూదాన భూములలో పేదల ఇండ్లు కూలగొట్టి, తామే ఇండ్లు ఇచ్చామనే ప్రభుత్వ.. అధికారుల వైఖరి అన్యాయమని, కూలగొట్టకుండా, నిజమైన అర్హులకు ఇవ్వాల్సిందని, మా పార్టీతో సహా అనేక మంది ఆ డిమాండ్ చేసినా అక్రమార్కుల బూచీ చూపి కూలగొట్టిందని, అఖిల పక్ష పార్టీలు, సంస్థలు, వ్యక్తులు వారి వారి పద్ధతుల్లో చేసిన పోరాట ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చి అక్కడ 311 మందికి పట్టాలు ఇచ్చిందని, అయితే 2018 నుంచి అక్కడ ఇండ్లు వేసుకున్న, ఆ స్థలంలో వున్న పేదలలో చాలా మందికి, ఇంకా చెప్పాలంటే ఎక్కువ మందికి అవకాశం రాలేదని, చాలా మంది మధ్యలో చేరిన వారికి, మధ్యవర్తుల ప్రమేయంతో వచ్చిన వారికి ఇండ్లు వచ్చాయని, అనేక నష్టాలను తెచ్చిందని, అనేక మంది జీవితాలలో విధ్వంసం సృష్టించిందని, అందుకే జిల్లా అధికారులు, ప్రభుత్వం అక్కడ నివసించిన పేదలందరికీ తగిన పరిశీలన ద్వారా గుర్తించాలని, వారికి హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు.

**భూదాన్ భూములపై శ్వేత పత్రం ప్రకటించాలి**

పేదల కోసం ఇచ్చిన భూదాన భూములు లక్ష ఎకరాలకు పైగా రాష్ట్రంలో ఉన్నాయని, ఈ భూములు అనేక మంది అక్రమార్కుల కబ్జా చేశారు. భూదాన్ బోర్డులోని వారు సైతం వారి ఇష్టాఇష్టాల ప్రకారం అనేక రకాలుగా అక్రమాలతో అమ్ముకున్నారు. చివరకు గత ప్రభుత్వం, అధికారులు కలిసి ఆ రికార్డులు అన్ని మాయం చేశారు. పేదలకు చెందాల్సిన ఆ భూములపై రికార్డులు వెలికి తీసి, వాటి వివరాలన్నీ ప్రజలకు శ్వేత పత్రం ద్వారా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆ భూములు అక్రమార్కుల చేతిలో ఉన్నవి విడిపించాలని, నిజమైన పేదలకు పంచాలని డిమాండ్ చేశారు.

## ఎల్‌పీజీ ఏజెన్సీల

చుట్టూ 3 మీటర్ల భద్రతా మండలం.
**డాక్యుమెంటేషన్ లేఅవుట్** ప్లాన్‌లు (కొత్త/పాత వాటికి రంగు–కోడెడ్), జిల్లా అధికారం నుండి ఎన్ ఓ సి సూచించిన ఫారమ్‌లలో దరఖాస్తు తయారీదారు సర్టిఫికెట్‌లను సమర్పించలి.నిటారుగా ఉన్న స్థితిలో మరియు వాటిని పడగొట్టలేని విధంగా ఉంచాలి.

**ఎన్ ఓ సి కోసం పరిశీలనలో..**

దరఖాస్తుదారు భూమ/స్థలాన్ని చట్టబద్ధంగా స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా అథారిటీ నిర్ధారించాలి.సిలిండర్లలో ఎల్ పీజీ నిల్వ కోసం ప్రాంగణాన్ని అభివృద్ధి చేయడం,ప్రజా భద్రత, ముఖ్యంగా పాఠశాలలు, ఆసుపత్రులు, స్థలాలు వంటి ఆఫ్‌సైట్ సౌకర్యాలకు సంబంధించిసైట్‌కు అగ్నిమాపక టెండర్ల ప్రాప్యతతో సహా సమీపంలోని అసెంబ్లీఅత్యవసర పరిస్థితిని పరిగణనలోకి తీసుకుంటారు,ప్రజా భద్రతకు సంబంధించిన ఏదైనా ఇతర విషయం కూడాపరిగణించబడుతుంది.జిల్లా అధికారులు పై విషయాలు పరిసిలన చెసి ఎన్ ఓసి కి ప్రతీ పాదన చెయ్యాలి.

**ప్రమాద కరంగా హెచ్ పి వంట గ్యాస్..**

పేలుడు పదార్థాలు చట్టం, 2016 గ్యాస్ సిలెండర్ ల నిబంధనలు ఉల్లఘన లో హేపీ గ్యాస్ వారు ముందు ఉన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఈ పరిస్థితి అధికం
–ఖమ్మం నగరం లోని నెహ్రూ నగర్ లో ఇంటి ప్రక్కన 50 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన కిరణ్ హేపీ గ్యాస్గొడాన్,నివాసాలు వెలిసిన నేటికీ కొనసాగు తొంది. రేకుల షెడ్ లో ఉన్న ఈ గొడాన్ వద్ద కనీస భద్రత చర్యలు లేవు.లీక్ లు లాంటి వి ఆయితే చట్టప్రకారం ఉండాల్సిన శిక్షణ పొందిన నియత్ర ణ సిబ్బంది లెరు.రోడ్డు పైన స్థాక్పెడతారు.గాలి,వెలుతూ రు లాంటివి సరిగా లేవు.
–ముస్తఫా నగర్,గాంధీ చోక్, మమత (ఎస్ ఆర్ విద్య సంస్థ ఎదురుగా) ఉన్న, నిత్యం రద్దీ గ ఉండే గాంధీచౌక్, మధిర లోని హేపీ గ్యాస్ ఏజెన్సి కార్యాలయాలు నివాసాలు మధ్య ఉన్నాయి.కార్యాలయాలు ల్లో 50 పైగా సిలెండర్ లు నిత్యం నిల్వ ఉంచి సర్ఫరా చేస్తున్నరు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ పరిస్థితి ఉంది.(మరి కొన్ని అక్రమాలు మరో కథనం లో)

## మార్చి నెలాఖరుకు లక్ష ఇళ్లు పూర్తి

చివరి నాటికి రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఇళ్లను పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేస్తామని ప్రకటించారు.
వచ్చే ఏప్రిల్ నెలలో మరో విడత ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చి తీరుతామని భరోసా ఇచ్చారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు :కమిషనర్

అన్నదమ్ముల వారికి ఉంటారని, వారికి ఉన్న ఇంటి స్థలంలో ఇల్లు నిర్మించుకుంటారన్నారు. అటువంటి వారిలో ఒక్కరికే మీటర్ ఇవ్వడం సరికాదని, అందరికీ మీటర్ అందేలా సభలో తీర్మానం చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ సమస్య 32 వార్డుల్లో ఉన్నట్లు తెలిపారు. అంతేకాకుండా మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికల రూపొందించాలని కోరారు. మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ అన్ని ఇండ్లకు లేదని, తక్షణమే దాన్ని పరిష్కారం చేయాలన్నారు. 30 వార్డు కౌన్సిలర్ దండి శ్రీజ మాట్లాడుతూ... డిబిఆర్ నగర్ 1, 2, 3 లలో ట్రాన్స్ఫార్మర్ ఇబ్బందితో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నట్లు తెలిపారు. అలాగే కోతులు పందులు స్వైర విహారం చేస్తూ ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా ఆటోనగర్ కాలనీలోకి వచ్చే ప్రధాన మట్టి రోడ్డు గుంతల మయంగా మారిందని, వీలైనంత త్వరగా దానికి మోక్షం కలిగించాలని కోరారు. 32 వ వార్డు కౌన్సిలర్ మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ... తమ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ సమస్య తీవ్రతరంగా ఉన్నట్లు తెలిపారు,అటు తర్వాత అందులో ఏర్పాటు చేసిన వైకుంఠధామం డంపింగ్ ఏర్పాటుతో చెత్త మయంగా మారిందన్నారు. కావున తక్షణమే స్పందించి అక్కడ పరిస్థితిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన కమిషనర్ ప్రతి ఒక్కరీ సమస్యను నోట్ చేసుకున్నామని, మని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, రెవెన్యూ ఆర్ ఐ శ్రీధర్ రెడ్డి , విద్యుత్ శాఖ, మిషన్ భగీరథ , మున్సిపాలిటీల ఏఈలు జిల్లా ప్రభాకర్ రావు, భాస్కర్ , బాబు, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.